www.prajasakti.com
ప్రజాశక్తి
మంగళవారం 8 నవంబర్ 2022

సచివాలయంలో డిఎల్‌డిఒ తనిఖీలు

ప్రజాశక్తి - చాగల్లు

చాగల్లులో సచివాలయంలో డిఎల్‌డిఒ వి.శాంతమణి సోమవారం తనిఖీలు నిర్వహించారు. సిబ్బంది సమయానికి రాకపోవడంతో తదితర విషయాలను గుర్తించారు. అనంతరం ఎంపిడిఒ కార్యాలయంలో ఎంపిడిఒ బొలిశెట్టి రాంప్రసాద్ అధ్యక్షతన సచివాలయ సిబ్బందితో సమావేశమయ్యారు. సచివాలయ పని వేళలపై ప్రశ్నించారు. సమయానికి రావాలని, ఇష్టానుసారంగా ప్రవర్తించడం సరికాదని హెచ్చరించారు. స్పందన అర్జీలు స్వీకరించేందుకు మధ్యాహ్నం 3 గంటల నుంచి 5 గంటల వరకు తప్పక సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండాలన్నారు. దీనికి డిడిఒలు ప్రత్యేక బాధ్యత వహించాలన్నారు. మూమెంట్ రిజిస్టర్ లేకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. విజిటింగ్ రిజిస్ట్రేషన్‌తో పాటు అన్ని రిజిస్టర్లు వినియోగించాలన్నారు. పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

విధుల్లోకి తీసుకోవాలని అంగన్‌వాడీల ధర్నా

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

విధుల నుంచి తొలగించిన అంగన్‌వాడీ కార్యకర్త గంగా భవానీని తిరిగి విధుల్లోకి తీసుకోవాలంటూ సోమవారం రాయవరం ప్రాజెక్టు సిడిపిఒ కార్యాలయం ఎదుట తూర్పుగోదావరి జిల్లాకు చెందిన అంగన్‌వాడీలు ధర్నా నిర్వహించారు. ధర్నాను ఉద్దేశించి అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు బేబిరాణి మాట్లాడారు. మండపేట నియోజకవర్గం రాయవరం ప్రాజెక్టు పరిధిలోని బిక్కవోలు మండలం ఊలపల్లి సెక్టారు కొమరిపాలెం గ్రామానికి చెందిన అంగన్‌వాడీ కార్యకర్త నడిపల్లి గంగాభవానీని ఎంపిపి భర్త కొల్లూరి సత్తిబాబు చేయిచేసుకుని, అధికారులకు సొమ్ములు ముట్టజెప్పి విధుల నుంచి తొలగింపజేశారన్నారు. రాజకీయనాయకులకు తొత్తులుగామారి గంగాభవానీని ఉద్యోగం నుంచి తొలగించిన అధికారులు, సిడిపిఒ, సూపర్‌వైజర్లను విధుల నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు..గంగాభవానీని తిరిగి విధుల్లోకి తీసుకుని తొలగించిన కాలానికి వేతనాన్ని చెల్లించాలని డిమాండ్ చేశారు. అంగన్‌వాడీలకు ఉద్యోగభద్రత కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కె.బేబిరాణి, సిహెచ్.అన్నపూర్ణ, బి.మార్తమ్మ, ఎన్.దుర్గాంబ, ఎన్.బలరాం, ఆదిలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

సిడిపిఒ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహిస్తున్న అంగన్‌వాడీలు

మాట్లాడుతున్న నాయకురాలు లక్ష్మి

కార్మికులకు భద్రత కల్పించాలి

ప్రజాశక్తి- దేవరపల్లి

మండలంలోని పరిశ్రమలలో కార్మికులకు భద్రతా సౌకర్యాలు మెరుగు పరచాలని సిఐటియు మండలం మహాసభ డిమాండ్ చేసింది. మహాసభ వివరాలను మండల నూతన అధ్యక్ష, కార్యదర్శులు తీపి లక్ష్మి, ఎస్.భగత్ మీడియాకు వెల్లడించారు. మండలంలో ఉన్న పరిశ్రమంలో వేలాది కార్మికులు పనిచేస్తున్నారన్నారు. వారికి ఎటువంటి రక్షణ పరికరాలు గాని భద్రతా చర్యలు గాని యాజమాన్యాలు తీసుకోవడం లేదని తెలిపారు. ఇటీవల కాలంలో పరిశ్రమలలో యాజమాన్యాల తప్పిదాల కారణంగా కార్మికులు మతి చెందుతున్నారని తెలిపారు. కార్మిక శాఖ అధికారులు తూతూ మంత్రంగా తనిఖీలు చేసి చేతులు దులిపేసుకుంటున్నారన్నారు. తక్షణమే కార్మిక శాఖ అధికారులు మొద్దు నిద్ర వీడి కార్మికులకు రక్షణ కల్పించాలని కోరారు. మహాసభ సందర్భంగా తొలుత సిఐటియు జెండాను ఆవిష్కరించారు. అనంతరం కార్యదర్శి నివేదికను ఎస్.భగత్ ప్రవేశపెట్టారు. మహాసభకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఎం.సుందరబాబు మాట్లాడుతూ జగన్ ప్రభుత్వం కాంట్రాక్ట్, స్కీము వర్కర్లను రెగ్యులర్ చేసి ఎన్నికల్లో ఇచ్చిన హామీ నిలబెట్టుకోవాలన్నారు. ఇసుక ధర విపరీతంగా పెరగడం వల్ల భవన నిర్మాణ రంగం కార్మికులు ఉపాధి కోల్పోతున్నారన్నారు. భవన నిర్మాణాల ద్వారా వచ్చిన సెస్‌ను కార్మిక సంక్షేమానికి ఖర్చు చేయాలని డిమాండ్ చేశారు. అంగన్‌వాడీ యూనియన్ నాయకులు బేబీరాణి మాట్లాడుతూ స్కీం వర్కర్ల పట్ల రాష్ట్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదన్నారు కరోనాకాలంలో సైతం స్కీం వర్కర్లు క్షేత్రస్థాయిలో పని చేశారని నేటికీ ప్రభుత్వం వారిని గుర్తించకపోవడం దారుణం అని అన్నారు. యుటిఎఫ్ మాజీ జిల్లా గౌరవ అధ్యక్షులు బండి సూర్యప్రకాశరావు సౌహార్థ సందేశాన్ని ఇచ్చారు. భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు వల్లేపల్లి నరసింహమూర్తి గ్యాస్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి గడ్డి కష్ణ, రైతు సంఘం సీనియర్ నాయకులు ఉండవల్లి కృష్ణారావు, కె.రత్నాజీ తదితరులు మాట్లాడారు. అనంతరం మహాసభ ఏకగ్రీవంగా నూతన కమిటీని ఎన్నుకున్నది. నూతన కమిటీ అధ్యక్షులుగా తీపి లక్ష్మి, వర్కింగ్ ప్రెసిడెంట్ గా మల్లిపూడి వెంకటలక్ష్మి, ప్రధాన కార్యదర్శిగా భగత్, మండల ఉపాధ్యక్షులుగా అయిన ప్రతి శ్రీనివాసరావు, కే స్వరూప రాణి, మండల సహాయ కార్యదర్శులు గా గేలం సత్తిబాబు, కే దుర్గారావు, కమిటీ సభ్యులుగా దుగ్గిన మాణిక్యం, ఎస్‌కె హబీబుల్లా, కె.ఆనందరావు, నీలం శివాజీ బి.కుమారి, కె.గంగాభవాని, కె.దేవిసావిత్రి, పాక పోచమ్మ, టి.సరోజినీ, ఎం.దుర్గ, ఆర్.రమేష్, మందపాటి సుజాతాలు ఎన్నికయ్యారు.

చట్టానికి రామోజీ అతీతుడు కాదు

మాజీ ఎంపీ ఉండవల్లి అరుణ్ కుమార్

ప్రజాశక్తి -రాజమహేంద్రవరం

చట్టానికి రామోజీరావు అతీతుకడుకాదని నిరూపించడమే తన ప్రయత్నమని మాజీ ఎంపీ ఉండవల్లి అరుణ్‌కుమార్ అన్నారు. సోమవారం ప్రకాష్ నగర్లఓని కమ్యూనిటీ హాల్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఉండవల్లి మాట్లాడారు. మార్గదర్శి కేసుకు పదహారేళ్ల వచ్చిన సందర్భంగా విలేకరులు సమావేశం ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. రాష్ట్రంలో చిట్ ఫండ్ కంపెనీలు నిబంధనలు పాటిస్తున్నాయా లేదా అనేదానిపై తనిఖీలు నిర్వహిస్తున్నట్టు వార్తలు వస్తున్నాయన్నారు. అయితే అధికారులు మార్గదర్శి చిట్ ఫండ్స్ జోలికి మాత్రం పోవడం లేదన్నారు. మార్గదర్శిలో తనిఖీలు చేపడితే స్టేలు తెచ్చుకుంటారని అధికారులు భావించి ఉండొచ్చని ఆయన అభిప్రాయపడ్డారు. చిట్ ఫండ్ కంపెనీ పేర ఇతర వ్యాపారాలు నిర్వహించకూడదన్న నిబంధన వుందన్నారు. అయితే నిబంధనలు అందరికీ వర్తింపజేయాలన్నారు. మార్గదర్శి కేసులోని విషయాలన్నింటిపై ఒక పుస్తకాన్ని, ఎపి విభజనపైన విభజన వ్యథ పేర మరో పుస్తకాన్ని రాయనున్నట్లు ఆయన తెలిపారు. రాష్ట్ర విభజన, అమరావతి పిటిషన్లపై ఈనెల 14న జరిగే విచారణకు హాజరు కానున్నట్లు చెప్పారు. పవన్ కళ్యాణ్ తనను ఎంతో గౌరవిస్తారని, ఇప్పటివరకు పవన్ కళ్యాణ్ పరిపాలన చేయలేదు కాబట్టి విమర్శించడానికి ఏమీ లేదన్నారు. ఎన్నికలలో డబ్బులు తీసుకున్నవారు ఓటు ఎవరికి వేసినప్పటికీ తాను ఎంత తీసుకున్నారో నిజాయితీగా చెప్పేస్తున్నాడని, ఇదొక మంచి పరిణామమని మునుగోడు ఎన్నికలను ఉద్దేశించి వ్యాఖ్యానించారు. ఈ సమావేశంలో అల్లు బాబి పాల్గొన్నారు.

విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎంపీ ఉండవల్లి అరుణ్‌కుమార్

స.హ.చట్టం అమలుకు చర్యలు

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

ప్రతి కార్యాలయంలో సమాచార హక్కు చట్టం అమలును కచ్చితంగా పాటించాలని కలెక్టర్ డాక్టర్ కె.మాధవీలత పేర్కొన్నారు. సోమవారం కలెక్టరేట్‌లోని స్పందన హాల్లో జెసి సిహెచ్.శ్రీధర్, డిఆర్ఒ జి.నరసింహులుతో కలిసి ఆమె అర్జీలుస్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాధవీలత మాట్లాడుతూ స్పందనలో 141 ఫిర్యాదులు అందాయన్నారు. వీటిని ఆయా శాఖలకు పంపామని తెలిపారు. అనంతరం ఆమె అధికారులతో మాట్లాడారు. జిల్లాలోని పలు శాఖల్లో ఖాళీ పోస్టులను గుర్తించి కారుణ్య నియామకాలు చేపట్టాల్సి ఉందన్నారు. వెంటనే ఈ వివరాలను అందించాలని అధికారులను ఆదేశించారు. సచివాలయం పరిధిలో ఖాళీగా ఉన్న వాటిని సచివాలయ, ఫ్రంట్ లైన్ వర్కర్స్ (కోవిడ్ సమయంలో గుర్తించిన శాఖల), ఎపిఎస్ఆర్‌టిసిలకు చెందిన పలు దరఖాస్తులు కారుణ్య నియామకాలు కింద పెండింగులో ఉన్నాయని, వాటికి ప్రాధాన్యత ఇచ్చి భర్తీ చేస్తామన్నారు. జిల్లాలో సమాచార హక్కు చట్టం కచ్చితంగా అమలు జరగాలని కలెక్టర్ పేర్కొన్నారు. ప్రతి కార్యాలయంలో సమాచార హక్కు అధికారి, సహాయ సమాచార హక్కు అధికారి, అప్పిలేట్ అధికారి పేరు, ఫోన్ నంబర్‌తో కూడిన బోర్డులు ప్రదర్శించాలన్నారు. ఆయా వివరాలు కలెక్టరేట్‌కు విధిగా నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. ఈ సందర్భంగా రాజమహేంద్రవరం బర్మా కాలనీకి చెందిన బడే గిరిబాబు, ఆర్యాపురానికి చెందిన వికలాంగులకు ట్రైసైకిళ్లు అందించారు. వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

కాలువ పూడ్చివేతపై చర్యలు

ప్రజాశక్తి - గోపాలపురం

తాడిపూడి కాలువ గట్లను ధ్వంసం చేసిన, పూడ్చిన వారిపై చర్యలు తప్పవని నీటిపారుదల శాఖ ఎఇ షమ్మీ స్పష్టం చేశారు. సోమవారం గోపాలపురం శివారు వాదాలకుంట రోడ్డులో గల పూడ్చివేత గురైన తాడిపూడి ఎమ్ -2మైనర్ ఉప కాలువను ఎఇ పరిశీలించారు. ఆమె మాట్లాడుతూ లిఫ్ట్ -2 తాడిపూడి కాలువకు సంబంధించి డిస్ట్రిబ్యూటర్ -2 (2.5 కిలోమీటర్) వద్ద ఎమ్-2 మైనర్ ఉప కాలువ ఉందన్నారు. ఇది సుమారు రెండు కిలోమీటర్లు పొడవు ఉంటుందన్నారు. సుమారు 16 మీటర్లు వెడల్పు ఉంటుందన్నారు. అయితే ఇటీవల ఒక రైతు సుమారు 800 మీటర్లు పొడవు కాలువను పూడ్చివేసి పొగాకు పంట వేసేందుకు చదును చేసినట్లు తెలిపారు. దీనిపై పలువురు ఫిర్యాదు చేశారని తెలిపారు. డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ ఆదేశాల మేరకు దీన్ని పరిశీలించినట్టు తెలిపారు. సంబంధిత రైతుతో మాట్లాడామని, కాలువను తిరిగి యథావిధిగా తవ్వాలని తెలపగా అందుకు నిరాకరించాడన్నారు. దీనిపై గోపాలపురం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్టు ఎఇ తెలిపారు.

పూడ్చేసిన కాలువను పరిశీలిస్తున్న ఎఇ

డిప్యూటీ సిఎంను కలిసిన కలెక్టర్

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

ఉప ముఖ్యమంత్రి, ఎక్సైజ్ శాఖ మంత్రి కె.నారాయణస్వామిని కలెక్టర్ డాక్టర్ కె.మాధవీలత సోమవారం మర్యాదపూర్వకంగా కలిసారు. స్థానిక షెల్టాన్ హోటల్‌లో ఆయన విడిది చేశారు. ఆయన్ని కలెక్టర్ కలిసి మొక్కను అందించారు. ఈ సందర్భంగా జిల్లాలో అమలు అవుతున్న ఎక్సైజ్ పాలసీ, 29 యూనిట్స్ స్థాపన వంటి విషయాలను ఆమె మంత్రికి వివరించారు.

ఇసుక లారీ సీజ్

ప్రజాశక్తి - తాళ్లపూడి

తాడిపూడి ఇసుక రీచ్ నుంచి ఎలాంటి కాగితాలు లేకుండా ఇసుకను అక్రమంగా తరలిస్తున్న లారీని సీజ్ చేశామని ఎస్ఐ కెవి.రమణ తెలిపారు. జెసి కంపెనీ ఉద్యోగి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసును నమోదు చేశామన్నారు.

ఎస్‌పి స్పందనలో 24 ఫిర్యాదులు

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా అడిషనల్ ఎస్‌పి(లా అండ్‌ఆర్డర్) ఎం.రజనీ ఆధ్వర్యంలో నిర్వహించిన స్పందనలో 24 మంది ఫిర్యాదులు అందించారు. ఎస్‌పి ఫిర్యాదుదారులతో ముఖాముకి మాట్లాడారు. వెంటనే విచారణ నిర్వహించి పరిష్కరిస్తామని ఆమె తెలిపారు. ఈ సమావేశంలో డిఎస్‌పిలు, ఇతర పోలీసు అధికారులు పాల్గొన్నారు.

13న కాపు కార్తీక వన సమారాధన

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం సిటీ

పార్టీలకతీతంగా ఈ నెల 13న కాపు కార్తీక వన సమారాధనను నిర్వహిస్తున్నామని వైసిపి నగర అధ్యక్షులు నందెపు శ్రీనివాస్, డిసిసిబి ఛైర్మన్ ఆకుల వీర్రాజు తెలిపారు. సోమవారం లీల ప్రివిలిన్ హాల్లో నిర్వహించిన విలేకర్ల సమావేశంలో వారు ఈ వివరాలను వెల్లడించారు. వన సమారాధనను ఘనంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. రాజమహేంద్రవరం అర్బన్, రాజమహేంద్రవరం రూరల్, రాజనగరం నియోజకవర్గాలతో పాటూ ఇతర ప్రాంతాల నుంచి 70 వేల మందికి పైగా ఈ వనసమారాధనకు హాజరవుతారని తెలిపారు. రాజానగరం జిఎస్ఎల్ కళాశాల వెనుక చక్రద్వారబంధం డివిబి.రాజు లే అవుట్‌లో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తామన్నారు. దీనికి జక్కంపూడి రామ్మోహనరావు ప్రాంగణంగా నామకరణం చేశామన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సీఎం కొట్టు సత్యనారాయణ, ఆర్ అండ్‌బి మంత్రి దాడిశెట్టి రాజా, పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్, జలవనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబు, సోము వీర్రాజు, కందుల దుర్గేష్, ముద్రగడ పద్మనాభం, వంగవీటి రాధా, చిన్న రాజప్ప తదితరులు హాజరవుతారన్నారు. ఈ సమావేశంలో బొంత శ్రీహరి, మనే దొరబాబు, వి.మురళి పాల్గొన్నారు.

మినీ ఫిష్ రిటైల్ ఔట్‌లెట్లపై అవగాహన

ప్రజాశక్తి - గోపాలపురం

వినియోగదారులకు నాణ్యమైన చేపలను తక్కువ ధరకే అందించాలనే ఉద్దేశంతో మినీ ఫిష్ రిటైల్ అవుట్ లెట్ల ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని, వీటిని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని మత్స్య శాఖ సహాయ సంచారకులు సైదా నాయక్ అన్నారు. సోమవారం మండలంలోని భీమోలు గ్రామలో గిరిజన మత్స్యకారులతో ఆయన సమావేశమయ్యారు. మినీ ఫిష్ రిటైల్ అవుట్ లెట్లు, ప్రదాన మంత్రి మత్స్య సంపద యోజన పథకాలపై అవగాహన కల్పించారు. ఆయన మాట్లాడుతూ ఒక యూనిట్ ఖరీదు రూ.3.25 లక్షలు ఉంటుందన్నారు. దీన్ని ఏర్పాటు చేసుకుంటే రాష్ట్ర ప్రభుత్వం బిసిలకు 40 శాతం, ఎస్‌సి, ఎస్‌టిలకు 60 శాతం సబ్సిడీ ఇస్తుందన్నారు. జగనన్న ప్రభుత్వం వచ్చిన తరువాత మత్స్యకారులు కుటుంబాలు ఆర్థికంగా అభివృద్ధి చెందే విధంగా చర్యలు తీసుకుంటుందన్నారు. నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి కల్పించేందుకు ఈ పథకం ఉపయుక్తంగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు మత్స్యకారుల సంఘ సభ్యులు పాల్గొన్నారు.

అవగాహన కల్పిస్తున్న సైదానాయక్

ఆర్థిక సాయం అందిస్తున్న సెయింట్ జోసెఫ్ యాజమాన్యం, విద్యార్థులు

ఆపదలో ఉన్నవారికి చేయూత నివ్వాలి

ప్రజాశక్తి - గోపాలపురం

ఆపదలో ఉన్న వారికి చేయూతనిచ్చేందుకు ప్రతి ఒక్కరు ముందుకు రావాలని సెయింట్ జోసెఫ్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ ప్రిన్సిపల్ సిస్టర్ జానెట్, కరస్పాండెంట్ సిస్టర్ అన్సిలేట్ అన్నారు. సోమవారం మండలంలోని వేళ్ల చింతలగూడెం గ్రామంలోని సెయింట్ జోసెఫ్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థులు, ఉపాధ్యాయుల తరుపు రూ.1.50 లక్షల సాయాన్ని విజయవాడలో స్నేహ బ్లైండ్ పీపుల్ స్వచ్ఛంద సేవా సంస్థకు వారు అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. చిన్నతనం నుంచే పిల్లలు సేవాదృక్పథాన్ని కలిగి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

కార్టూ'నిజం'



సర్కారు చేసే.. ఏ సర్వేకూడా వాస్తవ పరిస్థితుల్ని ప్రతిబింబించనీయడం లేదు కదరా..!!!

కొంతమూరులో న్యాయ విజ్ఞాన సదస్సు

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

జిల్లా న్యాయ సేవాధికారి సంస్థ ఆధ్వర్యంలో శిశు సంరక్షణ దినోత్సవాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా కొంతమూరు సచివాలయం వద్ద న్యాయ విజ్ఞాన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జిజ కె.ప్రత్యూషకుమారి మాట్లాడారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ గణాంకాల ప్రకారం ప్రతీ రోజు 7వేల మంది పిల్లలు చనిపోతున్నారు. ఈ దుస్థితికి పౌష్టికాహార లేమి, బాల్య వివాహాలు, రోగ నిరోధక శక్తి లేకపోవడం, కాలుష్యం కారణాలని తెలిపారు. బాల్య వివాహాల వల్ల తల్లీబిడ్డలకు ఆరోగ్య సమస్యలు వాటిల్లుతాయన్నారు. ఇదే సందర్భంగా స్త్రీల హక్కులు, చట్టాల గురించి అవగాహన కల్పించారు. డిప్యూటీ డిఎంహెచ్ఒ కె.సుధాకర్ మాట్లాడుతూ దేశంలో నవజాత శిశు మరణాలు 2.8 శాతంగా ఉన్నాయన్నారు వీటినివీటిని తగ్గించాలని వివరించారు. పానెల్ లాయర్ డి.వెంకటేశ్వరరావు తల్లిదండ్రుల మరియు వయోవద్ధుల పోషణ మరియు భరణ చట్టం, 2007 గురించి అవగాహన కల్పించారు. చైల్డ్ లైన్ ఎన్‌జిఒ కో-ఆర్డినేటర్ బి.శ్రీనివాసరావు, పంచాయతీ సెక్రటరీ ఎం.వెంకటరెడ్డి, కాతేరు సెక్టార్ ఎంపిహెచ్ఎస్‌బి జెవి.శాంతకుమారి, సిడిపిఒ జె.ఝాన్సీ రాణి తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు డిప్యూటీ సిఎం శంకుస్థాపన

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

గౌతమి జీవ కారుణ్య సంఘం భవనం అభివృద్ధి పనులకు ఉప ముఖ్యమంత్రి కె.నారాయణరావు సోమవారం శంకస్థాపన చేశారు. అనంతరం వై.జంక్షన్ నుంచి నగరంలో ఎండ్ టూ ఎండ్ విధానంలో రూ. 93 లక్షలతో నిర్మించనున్న రహదారి పనులకు ఎంపీతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. అర్హులందరికీ సంక్షేమ పథకాలను అందిస్తున్నామన్నారు. అర్హతే ప్రమాణికంగా పార్టీలకతీతంగా వీటిని అందిస్తున్నామని తెలిపారు. ఎంపి భరత్ మాట్లడారు. దాతలు వద్దుల ఆశ్రమం కోసం 19 ఎకరాల స్థలం ఇచ్చారన్నారు. దీన్ని మూడు అంతస్తుల భవనంగా అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రుడా ఛైర్ పర్సన్ ఎం.షర్మిలారెడ్డి, మున్సిపల్ కమిషనర్ కె.దినేష్ కుమార్, స్థానిక ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు

వాలీబాల్ పోటీల్లో ఉన్నగట్ల విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి - చాగల్లు

మండలంలోని బ్రాహ్మణగూడెం జిల్లా పరిషత్ హై స్కూల్లో జరిగిన జిల్లా స్థాయి వాలీబాల్ సబ్ జూనియర్ చాంపియన్ షిప్ పోటీల్లో ఊనగట్ల జడ్‌పిహెచ్ విద్యార్థులు ప్రతిభ కనబర్చారు. పుల్లూరి మోనికాసాయి, గుడాల నాగభవాని ప్రతిభ కనబర్చి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారని హెచ్ఎం టిఎస్.రామానుజం తెలిపారు. ఈ నెల 11న నెల్లూరు జిల్లా కావలిలో జరిగే రాష్ట్ర స్థాయి పోటీల్లో జిల్లా తరపున ఆడతారని తెలిపారు. విద్యార్థులను, పిఇటి లెనిన్‌బాబులను పిఎంసి కమిటీ, గ్రామ పెద్దలు అభినందించారు.

సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి

ప్రజాశక్తి - చాగల్లు

దేవాలయాలకు సిసి కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని ఎస్ఐ సిహెచ్‌వి.రమేష్ సూచించారు. ఇటీవల కాలంలో దేవాలయాల హుండీల్లో సొమ్ములు చోరీకి గురవుతున్నాయన్నారు. ఈ నేపథ్యంలో ఆలయాల్లో హుండీల పట్ల, విలువైన వస్తువుల పట్ల జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

మోర్తలో ఫ్యామిలీ ఫిజిషియన్

ఉండ్రాజవరం : మోర్తలో సోమవారం ఫ్యామిలీ ఫిజిషియన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా 72 మందికి వైద్య పరీక్షలు నిర్వహించామని వేలివెన్ను పిహెచ్‌సి వైద్యాధికారి ఇర్ఫాన్ తెలిపారు. ఈ సందర్భంగా 104 వాహన డాక్టర్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ నలుగురు గర్భిణులు, 52 మంది బిపి, మధుమేహం వ్యాధిగ్రస్తులను పరీక్షించి అవసరమైన మందును పంపిణీ చేశామన్నారు. ఈ కార్యక్రమంలో సచివాలయ ఎంఎల్‌హెచ్‌పి, సిహెచ్ఒ కె.రోజా, ఎఎన్ఎం చిన్నం జ్ఞానేశ్వరీలీల, సూపర్‌వైజర్లు, ఆశాలు పాల్గొన్నారు.

9న చాగల్లు మండల సమావేశం

చాగల్లు : మండల పరిషత్ సమావేశ మందిరంలో ఈ నెల 9వ తేదీ ఉదయం 11 గంటలకు మండల పరిషత్ సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు ఎంపిడిఒ బి.రాంప్రసాద్ తెలిపారు. ఎంపిపి మట్టా వీరాస్వామి ఆధ్వర్యంలో జరిగే ఈ సమావేశానికి జడ్‌పిటిసి, ఎంపిటిసి సభ్యులు, సర్పంచులు, అధికారులు సకాలంలో హాజరుకావాలని కోరారు.

మానవతా సేవలు అభినందనీయం

తాళ్లపూడి : మానవతా సేవా సంస్థ అందిస్తున్న సేవలు అభినందనీయమని ఎంపిపి జొన్నకూటి పోసిరాజు అన్నారు. ఈనెల 13న మానవతా శాఖ ఆధ్వర్యంలో నిర్వహించనున్న నేత్రదానం పోస్టర్‌ను తాళ్లపూడి పోలీస్ స్టేషన్, ఎంపిడిఒ కార్యాలయాల్లో సోమవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ఎంపిపి పోసిరాజు ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. నేత్రదాన శిబిరాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. స్టేషన్ హౌస్ ఆఫీసర్ కెవి.రమణ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మానవతా శాఖ మండల అధ్యక్షులు జోడాల వెంకటేశ్వరరావు, వైసిపి నాయకులు యాళ్ల బాబూరావు, జి.విజయరాజు, పోలీస్ సిబ్బంది గణేష్, దాస్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

పురస్కారాలు అందుకుంటున్న పుల్లా సోదరులు.

పుల్లా సోదరులకు లైఫ్ టైం అచీవ్‌మెంట్ అవార్డులు

ప్రజాశక్తి - కడియం

నర్సరీ రంగంలో విశేష కృషి చేసి కడియపులంకకు చెందిన సత్యదేవ నర్సరీ అధినేతలు పుల్లా ఆంజనేయులు, పుల్లా సత్యనారయణలకు లైఫ్ టైమ్ అచీవ్‌మెంట్ అవార్డులు దక్కాయి. మహారాష్ట్రలోని పూణేలో జరిగిన అంతర్జాతీయ హార్టిప్రో ఇండియా-2022 కార్యక్రమంలో వారు ఈ అవార్డులు అందుకున్నారు. మహారాష్ట్ర నర్సరీమెన్ అసోసియేషన్(ఎంఎన్ఎ) ఆధ్వర్యంలో వారిని శాలువతో సత్కరించి 'లైఫ్ టైం అచీవ్‌మెంట్ పురస్కారాలుఅందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంతర్జాతీయ హార్టిప్రో ఇండియా కార్యక్రమం ఒక ఐపిఎం లాంటి అంతర్జాతీయ స్థాయిలో ఉందన్నారు. ఈ సందర్భంగా కడియం నర్సరీల ఖ్యాతిని వివరించారు. ఈ కార్యక్రమంలో టిపి.వెంకటేష్, సమీర్ వాషి, నిషార్, లక్ష్మీపతి చౌదరి పాల్గొన్నారు.

ఘనంగా సివి.రామన్ జయంతి

రాజమహేంద్రవరం : స్థానిక ఎస్‌కెవిటి కళాశాలలో సోమవారం డాక్టర్ సివి రామన్ 134వ జయంతిని ఘనంగా నిర్వహించారు. ప్రిన్సిపల్ డాక్టర్ ఎబెల్ రాజబాబు, ఇంఛార్జి ప్రిన్సిపల్ డాక్టర్ డివి.రమణమూర్తి ఆధ్వర్యంలో ఫిజిక్స్ విభాగంలో నిర్వహించిన కార్యక్రమంలో పలువురు వక్తలు మాట్లాడారు. డాక్టర్ సివి రామన్ విజ్ఞాన రంగానికి చేసిన సేవలు చిరస్మరణీయమన్నారు. విద్యార్థులు పరిశోధన రంగంలో రాణించాలంటే రామన్ వంటి మహనీయుల జీవిత చరిత్ర తెలుసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ జివి.రమణ, కె.సరోజిని, టి.రూపాదేవి, అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.

పేదల కోసమే భూ పోరాటాలు

ప్రజాశక్తి - సీతానగరం

పేదల కోసమే ఈ నెల 16 నుంచి బూ పోరాటాలు చేస్తున్నామని సిపిఐఎంఎల్ రాష్ట్ర కమిటీ సభ్యులు పలివెల వీరబాబు తెలిపారు. స్థానికి పార్టీ కార్యాయంలో సోమవారం నిర్వహించిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర కమిటీ సమావేశం నిర్ణయం మేరకు ఈ నిర్ణయం తీసుకున్నామన్నారు. పేదల అభివద్ధికి భూ పోరాట కార్యక్రమానికి అన్ని పార్టీలు సహకరించాలని కోరుతున్నానన్నారు. ప్రజాపథంలో ప్రజా సమస్యలపై ప్రభుత్వాన్ని నిలదీస్తామన్నారు. ప్రభుత్వ భూములను ఆక్రమించి రియల్ ఎస్టేట్ వ్యాపారం చేసే వారిపై కేసులు పెట్టకుండా అన్యాయాన్ని ప్రశ్నిస్తున్న పేదలపై తప్పుడు కేసులు పెడుతున్నారన్నారు. సిఎం స్పందించి పేదలకు తక్షణమే పంట భూమిని పంచి పట్టాల ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో జిల్లా కమిటీ నెంబర్ నందమూరి చిట్టి స్వామి,రాజానగరం నియోజకవర్గ అధ్యక్షుడు సిద్దే నాగరాజు పాల్గొన్నారు.

నిధుల దుర్వినియోగంపై అలసత్వం తగదు

ప్రజాశక్తి -దేవరపల్లి

దేవరపల్లిలో 2015 నుంచి 2022 ఆర్థిక సంవత్సరం వరకు పంచాయతీ నిధుల్లో అవకతవకలు జరిగాయని, దీనిపై విచారణ చేయకుండా కాలయాపన చేస్తున్నారని జనసేన పార్టీ నాయకులు గంగరాజు అన్నారు. పార్టీ నాయకులు అంజి మాట్లాడుతూ అవకతవకలపై ఆధారాలతో అధికారులకు ఫిర్యాదు చేసినా నేటికీ స్పందించకపోవడం పలు అనుమానాలకు తావిస్తోందన్నారు. పంచాయతీకి రెగ్యులర్ కార్యదర్శిని నియమించడంలో ఎందుకు జాప్యం చేస్తున్నారని పార్టీ నాయకులు పీతల రాజు ప్రశ్నించారు. ఈ మేరకు తహశీల్దార్ కార్యాలయంలో జరిగిన స్పందనలో వారు ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు సత్తిబాబు, సిహెచ్.శివ, అనిల్ కుమార్, కవల సీత, మణికంఠ పాల్గొన్నారు.

250 మందికి వైద్య పరీక్షలు

ప్రజాశక్తి - సీతానగరం

మండలంలో కస్తూర్బా గాంధీ ఆశ్రమంలో సోమవారం నిర్వహించిన వైద్య శిబిరంలో 250 మందికి వైద్యపరీక్షలు చేశారు. కొంతమందికి కంటి పరీక్షలు చేశారు. 13 మందిని కంటి శస్త్రచికిత్సల నిమిత్తం వేమగిరి పరమహంస యోగానంద ఆసుపత్రికి తరలించారు. ఈ వైద్య శిబిరంలో డాక్టర్ సత్యం రమేష్‌బాబు, డాక్టర్ రాయుడు శ్రీనివాస్, గద్దే రామకృష్ణ, చంటిబాబు పాల్గొన్నారు.

బ్యాంకులో రికార్డులను పరిశీలిస్తున్న సిఐడి అధికారులు

'జయలక్ష్మి' బ్యాంకులో సిఐడి తనిఖీలు

ప్రజాశక్తి - పిఠాపురం

పట్టణంలోని స్థానిక ది జయలక్ష్మి ఎంఎం కో.ఆపరేటివ్ సొసైటీ లిమిటెడ్ (బ్యాంక్)లో సోమవారం సీఐడి అధికారులు తనిఖీలో భాగంగా పలు రికార్డు లను పరిశీలించారు. విశాఖపట్నం సిఐడి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ కెపి నాయుడు ఆధ్వర్యంలో తనిఖీలు నిర్వహించారు. అధికారులు బ్యాంకులో ఉన్న పలు రికార్డులను పరిశీలించారు. ఈ సమాచారం తెలుసుకున్న బాధిత డిపాజిట్ దారులు, బ్యాంక్ బాధిత సంఘం నాయకులు అక్కడకు చేరుకున్నారు. ఈ సందర్భంగా బాధితులు మాట్లాడుతూ కోర్టు తీర్పేసి ఇప్పటికి ఏడు నెలలు గడుస్తోంది అప్పటి నుండి న్యాయ పోరాటం చేస్తున్నామన్నారు. అధిక వడ్డీ వస్తుందనే ఆశతో బ్యాంకులో సొమ్ము డిపాజిట్ చేసుకున్న వారిలో ప్రస్తుతం కనీస అవసరాలకు సైతం డబ్బులేని స్థితిలో చాలా మంది ఉన్నారన్నారు. బ్యాంకులో డిపాజిట్లు, ఋణాలను పరిశీలించి, ప్రత్యేక నివేదిక తయారుచేసి బాధితులకు న్యాయం జరిగేలా చూడాలన్నారు.

ఆపదమిత్రలకు 12 రోజుల శిక్షణ ప్రారంభం

ప్రజాశక్తి-సామర్లకోట రూరల్

డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాకు చెందిన ఆపదమిత్రలకు స్థానిక విస్తరణ శిక్షణ కేంద్రంలో సోమవారం నుంచి 12 రోజులు పాటు జరిగే శిక్షణా తరగతులను శిక్షణ కేంద్రం ప్రిన్సిపల్, డిప్యూటి సిఇఒ జే వేణుగోపాల్ జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభించారు. సుమారు 100 మంది ఆపద మిత్ర వాలంటీర్లకు డిజాస్టర్ మేనేజ్మెంట్ డిపీఎం కిరణ్మయి పలు అంశాలపై వివరించారు. కార్యక్రమంలో ఇంకా ఫ్యాకల్టీ లు ఎంఎస్ఎన్ రెడ్డి, పి శ్రీనివాస్, కెఆర్ నీహారిక, కోనసీమ జిల్లాలోని గ్రామ వాలంటీర్లు పాల్గొన్నారు.

లింగ నిర్ధారణ చట్టరీత్యా నేరం

ప్రజాశక్తి - గండేపల్లి

గర్భినులకు లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహించడం, బాల్యవివాహాలు చట్టరీత్యా నేరమని న్యాయవాదులు కందుల వెంకటాచలం, మడికి రాంబాబు, విశాలాక్షి తెలిపారు. పెద్దాపురం అడిషనల్ జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ జి. హర్షవర్ధన్ ఆదేశానుసారం సోమవారం గండేపల్లి మండలం ఎల్లమెల్లి గ్రామంలో మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో న్యాయ విజ్ఞాన సదస్సును నిర్వహించారు. వివాహ వయసు రాకుండా బాలికలకు వివాహాలు చేయడం, లింగ నిర్ధారణ పరీక్షలు చేయించి భ్రూణ హత్యలకు పాల్పడే వారికి కఠిన శిక్షలు అమలు అవు తాయని హెచ్చరించారు. అనంతరం మోటార్ వెహికల్ చట్టంపై వివరించారు. అనంతరం గ్రామంలో ఇంటింటా పర్యటించి వివిధ చట్టాలపై అవగాహన కల్పించారు. నవంబర్ 12న పెద్దాపురం కోర్టు ఆవరణలో నిర్వహించే మెగా లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో న్యాయవాదుల, పారా లీగల్ వాలంటీర్లు ఆకుల మురళీకష్ణ మాసా చంద్రరావు, నూతలపాటి అప్పలకొండ, ఎస్ రెహమాన్, కుంచే నాని బాబు, సచివాలయ సిబ్బంది గ్రామస్తులు, పాల్గొన్నారు.

కంటి వైద్య శిబిరంలో 450 మందికి పరీక్షలు

ప్రజాశక్తి- తాళ్లరేవు

తాళ్లరేవులో క్రీమ్ స్వచ్ఛంద సంస్థ, సి. ఎం. సి. ఆసుపత్రి పిఠాపురం జడ్‌పిటిసి దొమ్మేటి సామ్యూల్ సాగర్ సహకారంతో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. తాళ్లరేవు సంతపేటలోని చర్చిలో సంస్థ ఫౌండర్ దొమ్మేటి వసంతరావు నేతత్వంలో కంటి వైద్య శిబిరాన్ని ఎంపీపీ రాయుడు సునీత ప్రారంభించారు. శిబిరంలో 450 మందికి పరీక్షలు నిర్వహించి, శస్త్ర చికిత్స అవసరమైనవారిని గుర్తించి సీఎంసి హాస్పిటల్ కు తరలించారు.. వైసిపి మండల ప్రధాన కార్యదర్శి రాయుడు గంగాధర్, సర్పంచుల సమాఖ్య మండల అధ్యక్షుడు టిళ్లపూడి నాగేశ్వరరావు, బిళ్లకుర్తి శ్రీనివాసరెడ్డి, చిట్టూరి చలపతి పాల్గొన్నారు.

రూ.4.3 లక్షల చోరీ సొత్తు స్వాధీనం

నలుగురి అరెస్ట్

ప్రజాశక్తి - కాకినాడ క్రైమ్

కాకినాడ పరిసర ప్రాంతాల్లో ప్రభుత్వ మద్యం దుకాణం, వివిధ ప్రాంతాల్లో దొంగతనానికి పాల్పడిన నలుగురు వ్యక్తులను అరెస్టు చేసి వారివద్ద నుంచి రూ.నాలుగు లక్షల 30 వేల చోరీ సొత్తు స్వాధీనం చేసుకున్నట్లు ఎస్‌పి పి.శ్రీనివాస్ తెలిపారు. సోమవారం ఎస్‌పి కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన ఎందుకు సంబంధించిన వివరాలను వెల్లడించారు. కాకినాడ సూర్యానారాయణ పురానికి చెందిన కర్రి లావరాజు, ఇదే ప్రాంతానికి చెందిన మరో ముగ్గురు నల్ల సాయి, శెట్టి సతీష్, దొమ్మేటి శివానందలు వివిధ కేసుల్లో పాత నేరస్తులని, అయితే మూసి ఉంచిన షాపుల షెల్టర్లను లక్ష్యంగా పెట్టుకుని దొంగతనాలు చేస్తున్న వీరిని గత నెల 27న కాకినాడ సినిమా రోడ్డో జరిగిన మద్యం దుకాణం దొంగతనం కేసులో వీరు నిందుతులన్నారు. దొంగతనాలపై నిఘా ఏర్పాటుచేసి కాకినాడ క్రైమ్ డిఎస్‌పి ఎస్ రాంబాబు పర్యవేక్షణలో కిరాణా షాప్‌లో దొంగతనం కేసులో ముగ్గురిని అదుపులోకి తీసుకోగా, మరో కరిని ఆదివారం మధ్యవర్తుల సమక్షంలో అరెస్టు చేసి వారు ఉపయోగించిన వాహనాలు, అమ్ముతున్న సారా, నగదును స్వాధీనం చేసుకున్నామన్నారు. ప్రభుత్వ మద్యం దుకాణ షాపులో జరిగిన చోరీ కేసులో రూ.ఒక లక్ష, గొల్లలో జరిగిన బంగారం వెండి చోరీ కేసులో రూ.98,000 సొత్తు, చర్చిలో జరిగిన చోరీ కేసులో ఒక లక్ష విలువ గల ఎంప్లిఫైయర్స్, కిరాణా షాపులో జరిగిన సిగరెట్ చోరీ కేసులో రూ.ల్లా రెండు వేల విలువగల సిగరెట్లను, గోడౌన్‌లో జరిగిన ఆయిల్ చోరీ కేసులో రూ.30 వేల విలువగల పది ఆయిల్ డబ్బాలను నిందితుల నుండి స్వాధీనం చేసుకోవడం జరిగిందని ఎస్‌పి శ్రీనివాస్ తెలిపారు. నిందితులను అరెస్టు చేసి రికవరి చేసిన సిసిఎస్ డి.ఎస్.పి ఎస్ రాంబాబు, ఎస్ఐలు విజయ కుమార్, పివిఆర్ మూర్తి, ఎఎస్ఐలను అభినందించారు.

స్వాధీనం చేసుకున్న సొత్తును చూపిస్తున్న ఎస్‌పి శ్రీనివాస్

గుర్తుతెలియని వ్యక్తి మృతి

ప్రజాశక్తి-కరప

గొర్రిపూడి సలపాక గ్రామల మధ్య కాలువ వద్ద గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం లభ్యమైనట్లు కరప పోలీసులు తెలిపారు. గ్రామ వీఆర్‌ఓ ఇచ్చిన సమాచారం మేరకు కరప ఎస్ఐ ప్రసన్న కుమార్ సంఘటన చేరుకుని వివరాలు సేకరించారు. మృతుడి వయస్సు సుమారు 50 సంవత్సరాలు ఉంటుందని, మృతదేహం గుర్తుపట్టలేని విధంగా ఉండడంతో ఈ సమాచారం ని కాకినాడ రూరల్ సిఐకు అందించినట్లు తెలిపారు. అనంతరం మతదేహాన్ని పోస్టుమార్టం మొత్తం కాకినాడ ప్రభుత్వాస్పత్రి తరలించారు. ఈ మేరకు అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

Before the Hon'ble Deputy Registrar of Chits:: Guntur
Dispute No. 02/2021

Between:
M/s. Sri Acyuta Chit Funds Pvt. Ltd , Rep by its Foreman/ BranchManager, 5/1 Arundelpet, Guntur ..... Disputant
And
Mr. Pambala Arun & Others ...Opponents
To
Opp. No-4: Mr.Pambala Reshma, W/o.Pachimala Srinivasa Rao, W/as P.E.T.,Z.P.H.School, Allipudi(Po&Md), East Godavari Dt-533041, R/o.Door No:85-1-7/1t1, VNR Villa Srinagar, Morampudi Junction, Rajahmundry Urban, East Godavari Dt.

Please take notice that the above dispute is filed against opponent No-4 & Others for Recovery of amount .The same is posted to Dt: 22-11-2022 for the appearance of you before the Deputy Registrar of Chits Office District Registrar, Guntur @ 2-00 PM. If you fail to attend the office of Deputy Registrar of Chits on that day the matter will be heard and decided exparte basis on the material available .
(By order of the Deputy Registrar of Chits)
B. Balaji Viswanath Reddy
Advocate for Disputant,
Guntur.

ఆదిత్యలో జాతీయ క్యాన్సర్ అవగాహన దినోత్సవం

ప్రజాశక్తి - కాకినాడ కార్పొరేషన్

స్థానిక ఆదిత్య డిగ్రీ కళాశాలలో ఎన్ఎస్ఎస్, ఉన్నత భారత అభియాన్ ఆధ్వర్యంలో జాతీయ క్యాన్సర్ అవగాహన దినోత్సవం కళాశాల అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ బిఇవిఎల్ నాయుడు ఆధ్వర్యంలో నిర్వహించారు. విద్యార్థులకు క్యాన్సర్ వ్యాధి దరి చేరకుండా తీసుకోవలసిన జాగ్రత్తలపై ముఖ్య అతిథిగా ప్రముఖ దంత వైద్యుడు అడ్డాల సత్యనారాయణ వివరించారు. నోటి కుహరం, ఊపిరితిత్తుల క్యాన్సర్ పురుషులలో 25% కంటే ఎక్కువ క్యాన్సర్ మరణాలకు కారణమయ్యాయని తెలిపారు. రొమ్ము, నోటి కుహరంలో క్యాన్సర్ మరణాలు 25% ఉన్నాయన్నారు. క్యాన్సర్‌ను ముందుగానే గుర్తిస్తే ఆ భాగానికి చికిత్స చేయవచ్చని అన్నారు. ప్రారంభ లక్షణాలు కనిపించినప్పుడు స్క్రీనింగ్ కోసం ప్రజలు నివేదించినట్లయితే దాని మరణాల రేటు కూడా గణనీయంగా తగ్గించవచ్చని తెలిపారు. ప్రజలు పొగాకు ఉత్పత్తుల వాడకం, గుట్కా,ఖైనీ, మద్యపానం వంటి దురలవాట్లకి స్వస్తి చెప్పాలని కోరారు. ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు ఈ అంశంపై తోటి యువతకు, ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ సత్యనారాయణ, ఇన్‌చార్జ్ మూర్తి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు టి తేజేశ్వరరావు, ఎల్ దివాకర రావు మరియు వాలంటీర్లు పాల్గొన్నారు.

డాక్టర్ అడ్డాల సత్యనారాయణను సత్కరిస్తున్న విద్యార్థులు, సిబ్బంది

గడప గడపకూ..

ప్రజాశక్తి-సామర్లకోట రూరల్

సామర్లకోట మండలం ఉండూరు గ్రామంలో సర్పంచ్ సత్యనారాయణ ధనలక్ష్మి ఉప సర్పంచ్ కొప్పిరెడ్డి రాధాకష్ణల ఆధ్వర్యంలో గడప గడపకు కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ ఛైర్మన్ దవులూరి దొరబాబు 1,2 సచివాలయాల పరిధిలోని ఇంటింటికి వెళ్లి సంక్షేమ పథకాలు వివరిస్తూ, ప్రజల సమస్యలు తెలుసుకున్నారు. ఆయన వెంట ఎంపిపి బొబ్బరాడ సత్తిబాబు, వైసిపి నాయకులు,గ్రామ పరిధిలోని పంచాయితీ అధికారులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

కాలువ పనులు పరిశీలన : పెద్దాపురం మండలం సిరివాడలో నూతనంగా నిర్మిస్తున్న కాలువ పనులను సోమవారం దవులూరి దొరబాబు పరిశీలించారు. జడ్పిటిసి గవరసాన సూరిబాబు, మండల ఉపాధ్యక్షుడు మిరియాల రాజ,వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అంబేద్కర్ ఆశయాలు ఆచరణీయం

ప్రజాశక్తి-కరప

అంబేద్కర్ ఆశయాలు ఆచరణీయమని ఎంఎల్ఎ కురసాల కన్నబాబు అన్నారు. దుగ్గుదూరు గ్రామానికి చెందిన ప్రముఖ అంబేద్కర్ వాది లెక్చరర్ పి.నరసింహమూర్తి అంబేద్కర్‌పై ఎన్నో పాటలు రచించి నేటికీ 50 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా రచయిత సవిలే రాజేష్ పాటకు పట్టాభిషేకం సోమవారం కరప చిరంజీవి కళ్యాణ మండపం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎంఎల్ఎ కన్నబాబు మాట్లాడారు. ఏర్పాటుచేశారు. కార్యక్ర మానికి ముఖ్య అతిథిగా ప్రముఖ వాగ్గేయకారుడు షాన్ రేంజర్ల రాజేష్ దళితులపై జరుగుతున్న అన్యాయాలు, వారి పాత్రపై పాటల ద్వారా తెలియ జేశారు. కార్యక్రమానికి ఆచార్యా శిఖామణి, డాక్టర్ బాబ్జి, ఎంపిపి శ్రీలక్ష్మి, స్వర్ణాంధ్ర సేవా ట్రస్ట్ అధ్యక్షులు గుబ్బల రాంబాబు, జన మిత్ర ఎడిటర్ పొనుగుమట్ల విష్ణుమూర్తి, ఎస్సీ కార్పొరేషన్ మాజీ ఈడి గుడాల కృష్ణ, మోకా పవన్ కూమార్, ప్రిన్సిపాల్ పాకాచంద్రరావు, పండు అశోక్ కుమార్, మారెళ్ళ రాఘవులు, ఎస్ వెంకటరావు, బౌద్ధ ఉపాసక గిడ్ల వీరప్రసాద్, రామ్ స్వరూప్ పాల్గొన్నారు.

ఆకతాయిలపై కేసు నమోదు

ప్రజాశక్తి - గండేపల్లి

మండలంలోని పి.సురంపాలెం జడ్‌పి హైస్కూల్‌లో చదువుతున్న కె.సురంపాలెం విద్యార్థినిలను కట్రావులపల్లి, పి.సురంపాలెం గ్రామంలకు చెందిన యువకులు స్కూల్ కి వెళ్ళి వచ్చేటప్పుడు ఏడిపిస్తూ, ఇబ్బందికరంగా ప్రవర్తిస్తున్నారని సెక్టార్ సూపర్ వైజర్, ఐసిడిఎస్ ప్రాజెక్టు, రంగంపేట వారు ఇచ్చిన రిపోర్టు పై గండేపల్లి పోలీసు స్టేషన్‌లో కేసు నమోదు చేశారు.

నంది మండపం వద్ద క్యూలైన్లో కిక్కిరిసి ఇబ్బంది పడుతున్న యాత్రికులు

భీమేశ్వరాలయానికి యాత్రికుల పోటు

ప్రజాశక్తి - సామర్లకోట

స్థానిక పంచారామ క్షేత్రమైన భీమేశ్వర స్వామి ఆలయానికి సోమవారం యాత్రికులు పోటెత్తారు. సోమవారం తెల్లవారుజాము నుండే జనం బారులు తీరారు. బయట ప్రాంగణంలో ఎటువంటి టెంట్‌లు లేకపోవడంతో గంటల తరబడి క్యూలైన్లోనే చిన్నా రులతో అనేకమంది ఇబ్బందులకు గురయ్యారు. దూర ప్రాంతాల నుంచి వచ్చే భక్తులను దృష్టిలో పెట్టుకొని ప్రత్యేక రోజులలోనైనా అధికారులు పూర్తిస్థాయిలో ఏర్పాటు చేయాలని పలువురు కోరారు.

గడువులోగా అర్జీలకు పరిష్కారం

ప్రజాశక్తి - పెద్దాపురం

స్పందన అర్జీలను వేగవంతంగా పరిష్కరించాలని అధికారులను ఆర్‌డిఒ జె సీతారామారావు ఆదేశించారు. సోమవారం స్థానిక ఆర్‌డిఒ కార్యాలయంలో నిర్వహించిన స్పందన కార్యక్రమంలో డివిజన్ లోని పలు గ్రామాలకు సంబం ధించి సమస్యలు పరిష్కారం కోరుతూ నాలుగు దరఖాస్తులు అందాయన్నారు.

IN THE HONOURABLE COURT OF THE MOTOR ACCIDENTS CLAIMS TRIBUNAL CUM SPECIAL JUDGE FOR TRIAL OF OFFENCES UNDER SCs & STs (POA) ACT,1989 CUM IV ADDITIONAL DISTRICT JUDGE AT SRIKAKULAM.

MVOP NO. 132/2021

Between:
Vanjarapu Pavani and others.
--- Petitioners.
And: **R-1** ShailendraKumar
And: **R-2** Dev Srinivas
---Respondents.
To:
R-2
Dev Srinivas, S/o Satya Narayana, Owner of Lorry No. **AP16TU- 8804**, Door No. 2-16\12, Block No.1, Vidya Nagar, Kakinada Rural, East Godavari District, Pin-533005.

NOTICE

Please take notice on the above matter that the above matter is posted to **21-12-2022** for your appearance **(R-2)**. You are hereby directed to appear before the above court on **21-12-2022** at **10-30 AM** either in person or through an Advocate without fail.Otherwise, the matter will be decided in your absence.

Korada. Govinda Raju
Advocate,Srikakulam.
Cell. 7569511040, 9440121716

మహారాజశ్రీ అమలాపురం 2వ అదనపు జిల్లా జడ్జి వారు కోర్టులో

M.V.O.P.No. 70/2020

Between:
సలాది అనంతలక్ష్మి సత్యవతి దేవి వగైరాలు
...పిటిషనర్స్
మరియు
పి.నవీన్ మరియు వగైరాలు ...రెస్పాండెంట్లు
TO:
R-2: కనుమూరి విజయకుమారి, W/o. విజయరామరాజు, R/o. D.No.3-4-21, కృష్ణమూర్తి వీధి, అమలాపురం, డా॥ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా.

పై నెంబరు ఓ.పి.లో మీకు కోర్టు ద్వారా ఎన్నిసార్లు సమన్లు పంపినను ఉద్దేశపూర్వకంగా తీసుకొనక కాలయాపన చేయుచున్నారు. పై కేసు **ది.02-12-2022 సంవత్సరం తేదీని మీ హాజరు నిమిత్తం వాయిదా కలదు.** కావున వాయిదా తేదీ ఉదయం గం॥ 10:30 నిమిషములకు పైకోర్టులో స్వయముగా గాని, వకీలు ద్వారా గాని హాజరయ్యి ఇందున ఆక్షేపణలు ఉన్న ఎడల తెలుపుకొనవలెను. లేని ఎడల మీ పరోక్షమున తీర్మానించబడును.

వాయిదా తేది : ది.02-12-2022

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)
నందెపు చిన వెంకటేశ్వరరావు
కుంచే శ్రీనివాసరావు
అడ్వకేట్స్, అమలాపురం

మహారాజశ్రీ కాకినాడ 6వ అడిషనల్ జిల్లా మరియు సెషన్స్ జడ్జి వారి కోర్టు :: కాకినాడ

G.M.O.P.No. 57/2022

బిట్వీన్:
శ్రీమతి కడియాల అన్నపూర్ణ
...పిటీషనర్
అండ్
నిల్ ...రెస్పాండెంట్

నోటీసు

పై నెంబరు గార్డియన్ ఓ.పి.నెంబరు 57/2022 నందు పిటీషనర్ శ్రీమతి కడియాల అన్నపూర్ణ తనను మైనర్ కడియాల స్వప్నకు మరియు ఆమె ఆస్థికి గార్డియన్ నియమించమని కోరుచూ పై కోర్టు నందు పై నెంబరు పిటీషనును దాఖలు చేసియున్నారు.

సదరు పిటీషను నందు ఎవరికైనా, ఏమైనా అభ్యంతరములు ఉన్న ఎడల పై కోర్టు నందు వాయిదా రోజు అనగా **ది.22-11-2022వ తేదీన పై కోర్టు నందు ఉదయం గం॥ 10౦30 గం॥లకు స్వయంగా గాని, ప్లీడరు ద్వారా గాని హాజరై తమ యొక్క అభ్యంతరములను, వాదనలను తెలియచేయవల్సిందిగా** ఇందు మూలముగా తెలియజేయడమైనది.

బి. హెచ్. పద్మనాభరాజు, అడ్వకేట్,
పిటీషనరు తరపున న్యాయవాది,
రామచంద్రపురం, రామచంద్రపురం.
6-11-22. సెల్: 98661 46075

CHANGE OF NAME

MALLIDI SRINIVASA REDDY, S/o. Satyannarayana Reddy, 1-36, Velamapeta, Pasalapudi, Rayavaram Mandalam, E.G. Dist., A.P. have changed my name from **MALLIDI SRINIVASA REDDI** & Father Name **SATYANNARAYANA REDDI** (Old Names) to **MALLIDI SRINIVASA REDDY** & Father name **SATYANNARAYANA REDDY** (New Name's). Hence after all my documents and correspondence will continue with my New Name **MALLIDI SRINIVASA REDDY,** S/o. **SATYANNARAYANA REDDY.**

మంగాదేవి చిత్రపటం వద్ద నివాళులు అర్పిస్తున్న సిఐటియు నాయకులు తదితరులు

మంగాదేవికి 'సిఐటియు' ఘన నివాళి

ప్రజాశక్తి -ముమ్మిడివరం

అంగన్‌వాడీ ప్రాజెక్టు అధ్యక్షులుగా, జిల్లా కమిటీ సభ్యులుగా , ముమ్మిడివరం సిఐటియు మండల కార్యదర్శిగా, జిల్లా కౌన్సిల్ సభ్యులు పనిచేసిన బి.మంగాదేవి ద్వితీయ వర్ధంతి సభ సోమవారం నిర్వహించారు. సిఐటియు మండల ఆఫీసులో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఈసందర్భంగా పలువురు నాయకులు ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. పలువురు మాట్లాడుతూ మంగా దేవి లేని లోటు తీరని లోటని, ఏ కార్మికునికైనా, కార్మికురాలికైనా సమస్య వస్తే సంబంధిత అధికారులు తీసుకువెళ్లి సమస్య పరిష్కారం అయ్యేంతవరకు విశ్రాంతి లేని పోరాటం చేసేవారు అని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి జి.దుర్గాప్రసాద్ మాట్లాడారు. కార్యక్రమంలో పి.మహేశ్వరి, టి.శ్రీదేవి, వీరరాజు, దుర్గారావు, గణేష్, సత్యానారాయణ, ఎవి.రమణమ్మ, జి.హైమావతి తదితరులు పాల్గొన్నారు.

కేక్ కట్‌చేస్తున్న ఎంఎల్‌సి తోట, పాల్గొన్న ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు

ప్రజా సంకల్పయాత్ర సంబరాలు

ప్రజాశక్తి-మండపేట

రాష్ట్ర ప్రజల కష్టాలను స్వయంగా తెలుసుకు నేందుకు సిఎం జగన్ చేపట్టిన ప్రజాసంకల్పయాత్ర ఐదు సంవత్సరాలు పూర్తయిన సంద ర్భంగా విజయలక్ష్మి నగర్ లో ఉన్న వైసిపి కార్యాలయంలో మున్సిపల్ ఛైర్ పర్సన్ పతివాడ నూక దుర్గారాణి అధ్యక్షతన సోమవారం సంబరాలు నిర్వహించారు. ఎంఎల్‌సి తోట త్రిమూర్తులు, మాట్లాడుతూ పాదయాత్రలో ఇచ్చిన ప్రతి హామీలను నెరవేర్చి, సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిన ఘనత సిఎం జగన్‌దేనని అన్నారు. అనంతరం కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర నాయకులు కర్రి పాపారాయుడు, రెడ్డి రాజబాబు, కౌన్సిల్ విప్ పోతంశెట్టి వరప్రసాద్, జెడ్‌పిటిసి సభ్యుడు కురుపూడి భవాని రాంబాబు, ఎంపిపి ఉండమట్ల వాసు, వైస్ ఎంపీపీ పసుమర్తి నాగేశ్వరరావు తదితరుల పాల్గొన్నారు.

ఘనంగా ఉరుసు ఉత్సవం

ప్రజాశక్తి -మండపేట

స్థానిక 27 వ వార్డు పరిధిలోని గాంధీ నగర్‌లోని మహబూబ్ సుభాని జెండా 24వ ఉరుసు గంధోత్సవం సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జెండా ఊరేగింపు గాంధీ నగర్, మెయిన్ రోడ్, కెపి రోడ్, రావులపేట, సయ్యద్ అల్లీపేటల్లో గంధాన్ని ఊరేగించారు. మహబూబ్ సుభాని జెండా వద్ద ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు.ఈ సందర్భంగా మండపేట జమియా మసిద్ ఇమాం ముహమ్మద్ గులాం ముర్షిద్ రజ్వి ప్రసంగించారు. కార్యక్రమంలో ముస్లింలు పాల్గొన్నారు.

రోగులకు భోజన వసతి

ప్రజాశక్తి-రాజోలు

రాజోలు ప్రభుత్వ ఆసుపత్రిలో ఇన్ పేషెంట్లకు రాజోలు జనసేన నాయకుడు కోళ్ల బాబి ఆర్థికసాయంతో సోమవారం భోజన వసతి కల్పించారు.గత కొద్దిరోజులుగా రాజోలు ఏరియా ఆసుపత్రిలో రోగులకు భోజనాలు ఏర్పాటు చేయడం లేదు. కాంట్రాక్టర్‌కు బిల్లు చెల్లించక పోవడంతో అతను భోజనాలు పంపిణీ నిలిపివేశాడు. దీంతో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులు ఆకలితో బాధపడుతున్నారని విషయం తెలుసుకున్న జనసేన నాయకుడు కోళ్ల బాబి వారికి భోజనాలు సమకూర్చారు. రిటైర్డ్ బ్యాంక్ మేనేజర్ గొల్లమందల సూర్య భాస్కర రావు మాట్లాడుతూ ప్రభుత్వం బోజనాలు ఏర్పాటు చేయకపోతే ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులకు భోజనం ఏర్పాట్లు చేస్తానని ముందుకు వచ్చారు. కార్యక్రమంలో జనసేన పార్టీ గ్రామ అధ్యక్షులు కాట్నరాజు జిల్లా కార్యదర్శి గుండబత్తుల తాతాజీ, నియోజకవర్గ నాయకులు పినిశెట్టి బుజ్జి తదితరులు పాల్గొన్నారు.

చెముడుకలంకలో 'కంటివెలుగు'

ప్రజాశక్తి - ఆలమూరు

మండలంలోని చెముడులంక ఎస్‌టిఎస్ఎన్ఎం జెడ్‌పిహైస్కూల్లో సోమవారం 'కంటి వెలుగు' కార్యక్రమాన్ని కార్యదర్శి యు.రేణుకతో కలసి మండల వైసిపి కన్వీనర్, సర్పంచ్ తమ్మన శ్రీనివాసు ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ కంటి వెలుగు పథకాన్ని వినియోగించుకోవాలని అన్నారు. ఇందులో భాగంగా నేత్ర వైద్యులు శ్రీలక్ష్మి ఆధ్వర్యంలో విద్యార్థుల్లో నేత్ర వైద్యపరీక్షలు చేశారు. ఈ లోపాలు ఉన్న వారికి కళ్లద్దాలతో పాటు ఉచితంగా మందులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం ఏడిద నాగేశ్వరరావు, వైసిపి నేతలు దొండపాటి చంటి, మోటూరి సురేష్, బొర్రా వీరబాబు, ఎఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

వృద్ధులకు చీరల పంపిణీ

ప్రజాశక్తి-అమలాపురం

అల్లవరం మండలం బోడసకుర్రు గ్రామపంచాయతీ పరిధిలో సోమవారం కమసాలమామిడి నందు వృద్ధులు, వితంతువులకు చీరలు పంపిణీచేశారు. సోమవారం గ్రామ సర్పంచ్ రొక్కాల విజయలక్ష్మి ఆధ్వర్యంలో శెట్టి బత్తుల సిద్ధార్థ యువజన సేవా సమితి అధ్యక్షుడు వార అవినాష్ వద్దులకు, వితంతువులకు సమకూర్చిన చీరలను అమలాపురం రూరల్ సిఐ వీరబాబు చేతుల మీదుగా పంపిణీ చేశారు కార్యక్రమంలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ సంక్షేమ సంఘం అధ్యక్షుడు మోసుగంటి దుర్గారావు, విత్తనాల అఖిల్, అయినవెల్లి శివాజీ, చోడే సాయి కిరణ్, పోతుముడి సత్య, గుత్తుల శ్రీకాంత్, నుకపెయ్ ప్రసాద్, ధోనీపాటి కార్తిక్ తదితరులు పాల్గొన్నారు.

చీరలు పంపిణీచేస్తున్న రూరల్ సిఐ వీరబాబు తదితరులు

లీగల్ సర్వీసులపై అవగాహన

ప్రజాశక్తి - ఆలమూరు

జాతీయ న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల మేరకు ఈ నెల 13 వరకు నిర్వహిస్తున్న లీగల్ సర్వీసెస్ అవేర్నెస్ కార్యక్రమంపై జూనియర్ సివిల్ జడ్జి దీపా దైవ కృప ఆధ్వర్యంలో ప్యానల్ లాయర్స్, న్యాయవాదులతో కలసి సోమవారం ఆల మూరులో ర్యాలీ నిర్వహించారు. జడ్జి మాట్లాడుతూ ప్రజలందరూ చట్టాల పైన అవగాహన ఉండాలన్నారు. న్యాయవాదులను పెట్టుకునే ఆర్థిక స్థోమత లేని వాళ్లకి ఉచితంగా న్యాయవాదులను ఏర్పాటు చేస్తామన్నారు. ఈ నెల 12 న జరగబోయే జాతీయ లోక్ అదాలత్ ను అందరూ వినియోగించుకోవాలన్నారు.కార్యక్రమంలో న్యాయవాదులు, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

మాట్లాడుతున్న జడ్జి దీపా దైవ కృప

పార్టీలకతీతంగా సంక్షేమ పథకాలు

ప్రజాశక్తి - రాజోలు

పార్టీలకతీతంగా ప్రజలకు సంక్షేమ పథకాలను రాష్ట్ర ప్రభుత్వం అందిస్తోందని రాజోలు ఎంఎల్ఎ రాపాక వరప్రసాదరావు అన్నారు. సోమ వారం మెరకపాలెం, కడలి గ్రామాల్లో నిర్వహించిన గడప గడపకూ.. మన ప్రభుత్వం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. కార్యక్రమం లో రాజోలు జెడ్‌పిటిసి సభ్యులు మట్టా శైలజా, కడలి, సోంపల్లి సర్పంచ్‌లు చొప్పల గుణనాథ్, శ్రీనివాస్ పలువురు పాల్గొన్నారు.

పథకాలను వివరిస్తున్న ఎంఎల్ఎ రాపాక

మద్యం విక్రేత అరెస్ట్

ప్రజాశక్తి -మామిడికుదురు

పెదపట్నం (బాబానగర్)కు చెందిన కత్తుమండ కాంతారావు మద్యం విక్రయిస్తూ పట్టు పడటంతో సోమవారం అరెస్టు చేసినట్లు నగరం ఎస్ఐ ఎస్.కె.జానీ బాషా తెలిపారు. అతని వద్ద నుంచి రూ.1050 విలువ చేసే 7 మద్యం బాటిళ్లు స్వాధీనం చేసుకున్నామన్నారు. పాశర్లపూడిలో వాహనాలు తనిఖీ చేస్తుండగా మద్యం సేవించి వాహనం నడుపుతున్న కొంకి రాంబాబు ను అరెస్టు చేశామని ఎస్ఐ తెలిపారు.

KANAKADURGA FINANCE LIMITED
(RBI ద్వారా గుర్తింపు పొందినది)
బ్రాంచిఆఫీస్ :
- ఫస్ట్‌ఫ్లోర్, ద్వారకా కాంప్లెక్స్, బస్టాప్ ఎదురు, రావులపాలెం
- ఫస్ట్‌ఫ్లోర్, హనుమాన్ కాంప్లెక్స్, కెఎన్ఎఫ్ మెయిన్‌రోడ్డు, అమలాపురం

బంగారు వేలం ప్రకటన

ఈ ప్రకటన ద్వారా ప్రజలకు తెలియజేయునది ఏమనగా ది. 25.11.2022 ఉ॥ 10-00 గం॥లకు మా బ్రాంచి ఆఫీసు నందు 388.66 గ్రాముల వస్తువులు కుదవపెట్టిన పాత బంగారం నగలు హెడ్డాఫీసు : డోర్ నెం.54-9-23, 100 అడుగుల రోడ్డు, ఆటోనగర్, విజయవాడ-7 నందు వేలం వేయబడుతున్నాయి. వేలం వేయబడుతున్న నగలు వినియోగదారులు సమయం దాటిపోయిన విడిపించు కోకుండా వదిలిపెట్టిన నగలు అప్పులు తీసుకున్న వారందరికీ మా వేలం నోటీసులు రిజిస్టర్ పోస్టుద్వారా పంపించడం జరిగింది. వేలంలో పాల్గొనదలచిన వారు తమ అడ్రస్ ప్రూఫ్ మరియు ఐడి ప్రూఫ్ వెంకట తీసుకొని రావాలి. సెక్యూరిటీ డిపాజిట్ మరియు టోకెన్ ఇవ్వడం అనేది కంపెనీ నిర్ణయంపై ఆధారపడి ఉంటుంది. మరిన్ని వివరాలు మరియు నియమ నిబంధనల కొరకు దయచేసి విజయవాడలో మా హెడ్డాఫీసులో సంప్రదించండి.

ఆథరైజ్డ్ ఆఫీసర్
కనకదుర్గా ఫైనాన్స్ లిమిటెడ్
H.O. : 100 అ॥ రోడ్డు, ఆటోనగర్, విజయవాడ-7.
Cell : 8008812798

మహారాజశ్రీ పిఠాపురం ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జివారి కోర్టులో : పిఠాపురం

I.A. 467/2019; O.S. 201/2019

Between:
యిందన శ్రీనివాసరావు ...వాది
మరియు
బొజ్జా అనేష్, S/o. విశ్వనాధం
డో.నెం. 11-55, మార్కండేయపురం గొల్లప్రోలు, కాకినాడ జిల్లా.... 1వ రెస్పాండెంట్

పై నెంబరు పిటీషన్‌లో బొజ్జా అనేష్ అనే మీరు 1వ రెస్పాండెంట్‌గా ఉండియున్నారు. వాది పై దావాని మీపైన మరియు 2వ రెస్పాండెంట్ అయిన మీ భార్య గారిపైన పిటీషన్ షెడ్యూలు ఆస్తి నిమిత్తం పిటీషన్ దాఖలు చేసియున్నారు. సదరు పిటీషన్‌లో మీకు ఎన్నిమార్లు కోర్టు నుండి నోటీసులు పంపించిననూ మీకు అమలుకాని కారణంగా కోర్టువారి అనుమతితో ఈ పత్రికా ప్రకటన ద్వారా తెలియజేయునది ఏమనగా పై నెంబరు పిటీషన్ మీ హాజరు నిమిత్తం **ది. 09-11-2022వ** తేదీన వాయిదా అయి ఉన్నది. కావున మీరు **ది. 09-11-2022వ తేదీ ఉదయం గం. 10-30 ని॥లకు** పిఠాపురం ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జివారి కోర్టు నందు వ్యక్తిగతంగా కానీ లేదా వకీలు ద్వారా కానీ హాజరు కావలెను. లేని ఎడల పై దావా మీ పరోక్షమున తీర్మానించబడునని యిందుమూలముగా తెలియచేయడమైనది.

పడాల రవి, అడ్వకేట్
పిఠాపురం. డో.నెం. 1-5-10, M.R. పేట,
తేది:07-11-2022 పిఠాపురం. సెల్: 98480 11614

మహారాజశ్రీ గౌరవనీయులైన అమలాపురం 2వ అదనపు జిల్లా జడ్జి వారు కోర్టులో

ARBEP.No.434/2021
AC.No.8/2021

Between:
Sriram Transport Finance Co. LTd, Amalapuram, Rep. by it GPA Holder
...Petitioner /DHR
AND
Talla Srinivasa Rao ***...1st JDR***

NOTICE

పైన చెప్పిన శ్రీ కోర్టు వారు ఎన్నిసార్లు Or 21 R22 CPC ప్రకారం సదరు JDR పై నోటీసులు జారీ చేసినను సదరు JDR నోటీసులు తీసుకొనక త్రిప్పివేయుచున్నారు. కావున కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం ది. 16-11-2022 సదరు నోటీసు JDR పై అమలు నిమిత్తం వాయిదా అయి ఉన్నది. కావున సదరు JDR **ది.16-11-2022 తేదీ ఉదయం గం॥ 10:30 ని॥లకు శ్రీ కోర్టు వారి ఎదుట హాజరయ్యి ఆక్షేపణలను తెలుపుకొనవలెను.** లేనిచో పరోక్షమున తీర్మానించబడును.

కళా వెంకట్రావు
అడ్వకేట్, అమలాపురం
సెల్: 94401 47955

ప్రకటన

మహారాజశ్రీ తణుకు సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

FD. O.S.No. 232/2018
I.A.No. 10/2021

పిటిషనర్ /వాది:
పెనుమత్స నాగ సత్యనారాయణ రాజు
మరియు
రెస్పాండెంటు /ప్రతివాది:
ర్యాలి రామకృష్ణ, తండ్రి: గాంధి, సా॥ డో.నెం. 2-92, సా॥ వడ్లూరు, ఉండ్రాజవరం మండలం, తూర్పు గోదావరి జిల్లా.

పై నెంబరు ఫైనల్ డిక్రీ అయినందున ప్రిలిమినరీ డిక్రీ కొరకు రాబట్టుకొనుటకు శ్రీ కోర్టు వారు **ది.24-11-2022న వాయిదా వేసియున్నారు.** ఆ రోజు ఉదయం గం॥ 10:30 ని॥లకు శ్రీ కోర్టు వారి ఎదుట హాజరు అయ్యి మీ ఆక్షేపణలు తెలియపరుచు కోవలసినదిగా, లేని ఎడల శ్రీ కోర్టు వారు పరోక్షముగా తీర్మానించబడును.

జి.ఎన్.వి.ఎస్.సిహెచ్.వై.ప్రసాద్
తణుకు, అడ్వకేట్, తణుకు.
07-11-22. సెల్: 77992 35999

ప్రకటన

మా క్లయింటు కోనసీమ జిల్లా, ఆత్రేయపురం మండలం, బొబ్బర్లంక, గ్రామ, డోరు నెం. 2-39/ 2, కాపురస్తులు **(లేటు) కటికిదల బాపిరాజు కుమారుడు సురేష్,** వయస్సు 28 సం॥లు ఆధార్ నెం. 8315 1107 7975 మాకిచ్చిన సంజాయిషీ పై యావన్మందికి తెలియజేయునదేమనగా..,

మా క్లయింటు ఈ దిగువ షెడ్యూలు దాఖల ఆస్తిని తన డోనర్స్ అయిన మరియు తల్లిగారైన శ్రీమతి కటికిదల వెంకటలక్ష్మి మరియు సోదరి అయిన సురేఖ ఇరువురు కలసి ది.18-08-2022 వ తేదిన వ్రాయించి ఇచ్చిన రిజిష్టరు సైటిల్మెంటు దస్తావేజు నెం. 1062/2022 వారికి దఖలుపడి వారియొక్క సంపూర్ణహక్కు భుక్తములతో అనుభవించు చున్నారు. వారి తాలుకు లింకు దస్తావేజు అనగా ది.10-09-2003 సం॥రం తేదిని వారి తండ్రి గారైన (లేటు) కటికిదల బాపిరాజు మరియు వారి తల్లి గారైన (లేటు) కటికిదల పల్లమ్మగారు కలసి ఆత్రేయపురం సబ్-రిజిస్ట్రారు ఆఫీసులో రిజిష్టరు కాబడి విభాగపు దస్తావేజు నెం. 389/2003గా వారి ఇంటి నుండి ఆత్రేయపురం మండల రెవిన్యూ ఆఫీసునకు వెళ్ళుచుండగా మార్గమధ్యంలో పోయినది అని ఎక్కడ వెతికనా దొరకలేదు అని తెలిపినారు. అలాగే పై పోయిన విభాగపు దస్తావేజు నెం. 389/2003 పై ఆత్రేయపురం పోలీసు వారికి ఫిర్యాదు చేయగా వారి పూర్తి విచారణ చేసి ది.02-11-2022వ తేదిన ధృవీకరణ పత్రంను జారీచేసినారు. మా క్లయింటుగాని వారి కుటుంబ సభ్యులు గాని సదరు పై పోయిన విభాగపు దస్తావేజు నెం. 389/2003 పై ఎట్టి తనఖాలు హామీలు ఎక్కడ ఏ బ్యాంక్, ఫైనాన్స్ సంస్థలలో పెట్టియుండలేదని, వాటిపై ఎక్కడ, ఏ కోర్టులో ఎటువంటి తగాయిదాలు లేవు అని నిష్పేచి ఆస్తి అని తెలిపినారు. పై పోయిన విభాగపు దస్తావేజు నెం. 389/2003 పై ఎవరికైన ఏమైన ఆక్షేపణలు, అభ్యంతరములువున్న ఎడల వారి అభ్యంతరములు ఆక్షేపణలను వ్రాత పూర్వకంగా రుజువులతో ఈ దిగువ ఎడ్రసుకు తెలుపుకోవలెను.

పుట్టేవు రంగ సాయి మిత్ర
అడ్వకేటు & నోటరీ, 11-03-10,
శేషయ్యమెట్ట కోర్టులు వెనుక, రాజమండ్రి.
సెల్ నెం.: 98497 13454